

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 277 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 03, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అతనో సామ్రాజ్య కర్త



- మహానేతను మరువలేకపోతున్నాం • నాటి నైపుణ్యత నేడు కొరవడింది • నాడు నేడు ఎప్పుడూ చిరస్థాయిగా పేరు నిలుపుకున్న ఏకైక నేత వైఎస్సాఆర్ • ప్రజల బాధలను పట్టించుకున్న నేత • పేదల పక్షాన నిలిచిన నేత • రైతులను ఆదుకున్న మహోన్నతుడు • గుండె జబ్బు పట్టిన పిల్లలను రక్షించిన వైద్యుడు • ఉమ్మడి రాష్ట్ర రాజకీయాలకు వన్నెతెచ్చిన మొనగాడు • ప్రజా సేవకు ప్రాణం ధారపోశారు • తన చిరునవ్వు నిండా పేద ప్రజల సంక్షేమమే • శత్రువులతో సైతం శభాష్ అనిపించుకున్న ఓండ్లి లీడర్ • వైఎస్సార్ మరణ వార్త విని వందల మంది ప్రాణాలు తీసుకున్నారు • నడిచిన తీరు చేసిన సేవ రాజకీయంలో చూపిన పుణ్యం వైఎస్సార్ ను రారాజును చేసింది • వైఎస్సార్ లాగా సేవచేసే నాయకులు నేడు కొరవడ్డారు • డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో చరిష్మా కలిగిన మహానేతగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయమైన పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నారని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు.వైయస్సార్ మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలను నేటికీ ప్రభావితం చేస్తుంది అనడంలో ఎలాంటి అతియో శక్తి లేదన్నారు.స్వార్థం లేని రాజకీయ నాయకులలో వైఎస్సార్ ప్రప్రదముడు అన్నారు.ఉచిత వైద్యం, ఆరోగ్యశ్రీ,ఉచిత విద్య,ఫీజు రియంబర్స్మెంట్,రైతన్నల మేలుకోరి ఉచిత కరెంటు,రైతులకు రుణమాఫీ,పావలా వడ్డీకి రుణం....,అత్యవసరమైన వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ సర్వీస్,వికలాంగులకు మొట్టమొదటిసారిగా రిజర్వేషన్ హక్కులను కల్పించిన మహోన్నత నేత,ఈ రకంగా ప్రజాసేవకు ఊతమిచ్చిన రాజకీయ ప్రావిణ్యునిగా ఎనలేని సేవలు అందించారన్నారు.తను మరణించి 16 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తెలుగు ప్రజలు తన జ్ఞాపకాలను తన చిరునవ్వును తన పలకరింపును తన ప్రజాసేవను మర్చిపోలేకపోతున్నారంటే వైఎస్సార్ నిర్మించిన సామ్రాజ్యం అంత సామాన్యంగా చెదిరిపోయేది కాదన్నారు.పేద ప్రజలకు సేవ చేయాలంటే ఎవరైనా వైఎస్సార్ తర్వాతనే అన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిండు అసెంబ్లీ సభలో వైఎస్సాఆర్ ఉమ్మడి రాష్ట్రానికి

- మిగతా 2లో..



**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగల పార్టీలు

**మంత్రి వివేక ఘాటు విమర్శలు**

**మంచిర్యాల, సెప్టెంబర్ 2(జై భీమ్ న్యూస్):**

బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు తోడు దొంగలు అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. రైతులకు సరిపడ యూరియా అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. యూరియా కోసం బీజేపీ, బీఆర్ఎస్ ధర్నాలు చేయాల్సింది గల్లీల్లో కాదని ఢిల్లీలో అని చురకలంటించారు. మంగళవారం మందమర్రి మండలం రామ క్రిష్ణపూర్ లో 230 లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. తర్వాత ఫిషరీస్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి 12 వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పది ఏండ్ల కాలంలో తెలంగాణలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ సంపదను దోచుకోవడం, ప్రాజెక్టుల పేరుతో కమిషన్లు దండుకోవడం ఒక్కటే బీఆర్ఎస్ లక్ష్యంగా ఉండేదన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్తో చెన్నూరులో రైతుల పంటలు మునిగిపోతే గత బీఆర్ఎస్ నాయకులు ఏనాడు పట్టించుకోలే విమర్శించారు. కేవలం కమిషన్ల కోసమే కేసీఆర్ తుమ్మిడిహట్టి నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్ను తరలించారని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని.. అర్హులందరికీ డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల మందికి ఇండ్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు.





## తెలంగాణలో కొత్త విద్య విధానం అమలుకు ప్రణాళిక

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ విద్యా విధా నాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, చైర్మన్ గా మరో ఐదుగురు సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్ రెడ్డి సర్కార్.. విద్యారంగంలో సంస్కర ణలే ప్రధాన లక్ష్యంగా ఈ కమిటీ అధ్యయనం చేసి అక్టోబర్ 30లోపు నివేదిక అందించాలని ఆదేశించింది. 2024 జూలైలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్ గా మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, సభ్యులుగా మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమిం చింది, ఆ కమిటీ సైతం జాతీయ విద్యా విధానం ఏ అంశాలను అమలు చేయవచ్చో వివరిస్తూ.. నివేదిక ఇవ్వాలని గత ఏడాది అధికారులను ఆదేశించింది, అయినా ఇప్పటివరకు నివేదిక ఇవ్వలేదు ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా మరో

- మిగతా 2లో..

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ

పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం

2

## ఉచిత విద్యుత్ అంటే వైఎస్

ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే

ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి

వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా

వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం

వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేంవత్

సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్కు అవార్డు అందచేత

8



# అతనో సామ్రాజ్య కర్త



















మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు చేసిన సేవలను ఎంతో అద్భుతంగా పొగిడారన్నారు.ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏకపక్షంగా కొనసాగించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించిన వైద్య నిపుణునిగా పేరుగాంచారన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఉద్యమాలను గౌరవించిన ఏకైక గొప్ప మనసు కలిగిన ప్రజానాయకునిగా వైఎస్సార్ నిరూపించారన్నారు. పేద చిన్నారుల గుండె జబ్బు కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మాన్యశ్రీ మందకృష్ణ పోరాటాన్ని మెచ్చుకొని లక్షలాదిమంది పేద చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్ చికిత్స చేయించుటకు అంగీకరించిన మనసున్న మహారాజుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.ప్రజా ఉద్యమాలను గౌరవిస్తూ సుమారుగా లక్షల సంఖ్యలో ఉద్యోగ నియమాకాలు చేపట్టారన్నారు.తెలుగు ప్రజల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచిన వైఎస్సార్ రాజకీయ జీవిత చరిత్రను ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు గుర్తింపుగా పుస్తక రచనలను రూపొందించాలన్నారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకొని ఆణిముత్యంలా వెలుగొందిన వైఎస్సార్ పేద ప్రజల గుండెచప్పుడుగా పేరు సంపాదించుకున్నారన్నారు.తన చివరి శ్వాస వరకు ప్రజాసేవకే కట్టుబడి ఉన్నారన్నారు.ప్రజా రచ్చబండ కోసం వెళ్లి ప్రాణాలను తీసుకున్నారన్నారు.తన చిరునవ్వు తన చివరి శ్వాస వరకు ప్రజాసేవకే కట్టుబడి ఉన్నారని గర్వంగా చెప్పారు.ప్రతిపక్షాలు ,ప్రభుత్వ పక్షాలు ఏవి తన పరిపాలనను ఎదిరించలేకపోయాయని.ప్రతిపక్షాలు సైతం గర్వపడే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన నడిపించిన ఘననీయుడిగా ఆదర్శవంతమైన పాలనను అందించారన్నారు.కోట్లల్లో అభిమానులను సంపాదించుకున్న పేదల కోటీశ్వరుడుగా వెలుగొండరన్నారు.ఏకపక్ష నిర్ణయాలను అమలుపరిచి దేశాన్ని ప్రభావితం చేసే విధంగా తన పరిపాలన పనితనాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు.అన్నింటికన్నా సర్వ మతాలకు సమాన ప్రాధాన్యత నిస్తూ మతకల్లోలాలు మతవిద్వేషాలు మత అల్లర్లు మతరాగ ద్వేషాలు మత గోడువులు మత దాడులు ఎక్కువగా జరగకుండా అన్ని మతాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వాన్ని నడిపించారన్నారు.ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు ప్రజాసేవ అంటే ఎలా ఉంటుందో చేసి నిరూపించారన్నారు.ఆసరా పెన్షన్ల ప్రదాత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న చిరునామా వైఎస్సార్ లాంటి నేత నేటి దినాల్లో కనిపించడం లేదని పేద బడుగు బలహీన వర్గాల బిడ్డలు కన్నీరు మున్నిరవుతున్నారన్నారు. తన సేవలు నేటి ఆరోగ్య శ్రీ రూపంలో ఇందిరమ్మ ఇండ్ల రూపంలో స్కాలర్షిప్స్ రూపంలో ఆదర్శవంతమైన ఆసరా పెన్షన్ల రూపంలో నేటికీ చూస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నామన్నారు.అలాంటి అన్ని సంక్షేమాల రూపంలో మిమ్మల్ని చూస్తూనే ఉంటామని మీరు పంచిన ఆ వెలిగే ఇప్పటికీ ప్రజల జీవితాలను వెలుగు వస్తుందని తెలియజేయడంలో ఎంతో గర్వపడుతున్నామన్నారు చరిత్ర మరువలేని పేరు వైఎస్సార్ అని అదే జనం గుండెల్లో నిలిచిపోయిన రూపం అతనిదని తన ప్రజాసేవ విశ్వరూపాన్ని ప్రజలు కొనియాడుతున్నారన్నారు.రైతు రుణమాఫీని దేశం గర్వించేలా 42 వేల కోట్ల రూపాయలను ఏకకాలంలో మాఫీ చేసిన ఏకైక నాయకుడు వైఎస్సార్ మాత్రమే అన్నారు.రైతు పండించిన పంటకు 2100 పైగా గిట్టుబాటు ధరను చూపించిన రైతు బాంధవుడు అన్నారు.విద్యా ప్రావీణ్యతకు ఎక్కడ లేని ఆధిక్యతను పెంచి పేద బిడ్డలు చదువుకోవడానికి ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా ప్రవేశపెట్టిన విద్యాప్రదాత అన్నారు. స్వీయ సామ్రాజ్యాన్ని స్థాపించుకున్న వైఎస్సార్ ప్రతిపక్షాల కంచుకోటగలిగిన స్థానాలను కూడా బద్దలు కొట్టారన్నారు.ఢిల్లీ పీఠాలను నాడే కదిలించిన డేరింగ్ డాషింగ్ నాయకునిగా చరిత్రలోనికి ఎక్కారన్నారు.వ్యాపార రంగాన్ని పారిశ్రామిక రంగాన్ని ఐటి రంగాన్ని ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి రంగాన్ని బలోపేతం చేసి ప్రభావితులయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తీరాలని 2009 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తీరారన్నారు.ఒకే ఒక్క రాజకీయ నేత 11 కోట్ల ప్రజలను ఇంతలా ప్రభావితం చేసి మరెన్నో కోట్ల మంది ప్రజలను ఆకర్షించి అకాల మరణం పొందడాన్ని రాజకీయ నాయకులే కాదు ప్రభుత్వాలే కాదు సామాన్య ప్రజలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు.నేటి రాజకీయాల్లో రాజశేఖరుని ప్రావీణ్యత మచ్చుకైనా కానరావడం లేదన్నారు.తనకన్నా రాజకీయ అనుభవం రాజకీయ పరిజ్ఞానం రాజకీయ గొప్పతనం కలిగిన నేతలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నప్పటికీ అందరికన్నా పై స్థాయి సేవలను కొనసాగించిన ఏకైక నేత మాత్రం రాజశేఖరుడని మాత్రమే గర్వంగా చెప్పుకోగలమన్నారు.ఒక నాయకుని మరణ వార్త తెలుసుకొని వందల మంది ప్రాణాలు తీసుకోగలిగినారంటే అతనిపై వాళ్లకు ఉన్నటువంటి నమ్మకం విశ్వాసం గౌరవం ప్రేమానురాగాలు ప్రాణాలు తీసుకునే అంత గొప్పవిగా ఉన్నాయని అలాంటి పరిస్థితులను 79 సంవత్సరాల దేశ రాజకీయాలలో ఎప్పుడు కనివిని చూసి ఉండమన్నారు.నేడు తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్న నాయకులు, ప్రతిపక్షంలో ఉన్న నేతలు ఎవ్వరైనా ఒక్కసారి వైయస్సార్ చరిత్రను వైఎస్సార్ సేవలను వైఎస్సార్ చరిష్మాను గుర్తుకు తెచ్చుకోవాలంటూ కోరారు.వికలాంగుల సమాజానికి పెద్దపీటవేసిన వైఎస్సార్ వాళ్ళందరికీ రిజర్వేషన్లు కల్పించడంతోపాటు అన్ని నామినేటెడ్ పదవులలో,అధికార పదవులలో అత్యధిక ప్రాధాన్యత నిచ్చి తన గొప్పతనాన్ని చాటుకున్నారన్నారు.భగవంతుని స్వరూపం పేద ప్రజల పక్షాన ఉంటుందని తెలియజేయడంలో ఎంతటి గర్వం దాగింటుందో దైవభక్తి కలిగిన స్వర్గీయ నేత వైఎస్సార్ పేద ప్రజలు అంటే ప్రాణంగా భావించే వారిని చివరకు అదే పేద ప్రజల కోసం తన ప్రాణాలను తీసుకోవడానికి కూడా వెనకాడలేదని గర్వంగా చెప్పారు.అలనాడు తను నాటిన ఆదర్శవంతమైన పథకాల వర్షం నేటికీ కురుస్తూనే ఉందన్నారు.పేదలను ఆదుకోవడంలో పేదలకు అండగా నిలవడంలో పేదలను కాపాడడంలో పేదలకు కూడు గుడ్డ ఉపాధి వైద్యం విద్య సకల సౌకర్యాలను అందించిన ఘన చరిత్ర కలిగిన నేతలలో నాడు నేడు ఎప్పుడు వైఎస్సార్ వెలుగొందుతూనే ఉంటారని అందుకనే వైఎస్సార్ ను గర్వంగా కొనియాడుతామని బాహాటంగా చెప్పారు.తెలుగు రాష్ట్రాలు తెలుగు సంస్కృతి తెలుగు ప్రభావం తెలుగు జాతీయులు బ్రతికున్నంత కాలం వైఎస్ఆర్ సేవలు వెలుగొందుతూనే ఉంటాయన్నారు.మహనీయులను స్మరించుకోవడం మహనీయులను జ్ఞాపకం చేసుకోవడం మహనీయుల కీర్తిని ప్రజలకు తెలియజేయడం మహనీయుల అడుగుజాడలో నేటి రాజకీయ నాయకులు నడుచుకోవాలని తాపత్రయపడడం తెలుగుజాతి బిడ్డగా జై భీమ్ పత్రిక యజమానిగా తన బాధ్యతగా భావిస్తానన్నారు.

## తెలంగాణలో కొత్త విద్య విధానం అమలుకు ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

కమిటీని నియమించింది. రాష్ట్ర సర్కార్, తాజాగా సొంత పాలసీ రూపకల్పన కోసం ఏడుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తారు. అవసరమైతే మరో సభ్యుడిని నియమిం చుకునే అధికారాన్ని ఛైర్మన్‌కు కల్పించారు. ఈ కమిటీ అక్టోబరు 30వ తేదీలోగా తమ నివేదికను ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. తెలంగాణ రైజింగ్–2027' లక్ష్యానికి అనుగుణంగా కొత్త విద్యా విధానం ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. డిజిటల్ బోధన, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్క రణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశా లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పారిశ్రామిక రంగానికి, విద్యాసంస్థలకు మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు తగిన సూచనలు చేయాలని కోరింది. పాఠశాల విద్య నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు అన్ని స్థాయిల్లో అవసరమైన సంస్కరణ లను ఈ కమిటీ సిఫారసు చేయనుంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను కాషాయీకరణ చేసేందుకే ఎన్ఈపీ-2020ని ఏకపక్షంగా తీసుకొచ్చిందని పలురాష్ట్రాలు విమర్శిస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటక, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించి సొంత విధానాలను రూపొందించు కుంటున్నాయి. ఇప్పటి వరకు తటస్థంగా ఉన్న తెలంగాణ సైతం ఇప్పుడు అదే బాటలో పయని స్తోంది. ఎన్ఈపీలోని వివాదాస్పద అంశాలను పక్కనపెట్టి, రాష్ట్ర అవసరాలకు తగినట్లుగా కొన్ని ముఖ్యమైన అంశాలను స్వీకరించి ఈ కొత్త విధానా న్ని రూపొందించనున్నట్లు తెలుస్తోంది. ఈ నూతన విద్యా విధా నాన్ని 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తుంది.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ**
**పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం**

**విశాఖపట్నం,సెప్టెంబర్ 1(జై భీమ్ న్యూస్):**

వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- విశాఖ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో బలమైన రుతుపవనాల ద్రోణి కొనసాగుతోంది. దీంతో ఏపీ వ్యాప్తంగా ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఉత్తర కోస్తాలో ఒకటెండు చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావం సుమారు రెండు రోజుల పాటు- కొనసాగుతుందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వానలు పడొచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి తదితర జిల్లాల్లో వానలు పడ్డాయి. అత్యధికంగా సాయంత్రం 5 గంటల వరకు విజయనగరం జిల్లా గుర్లలో 76.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇదిలావుంటే జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. దీంతో ఒక గేటు- మూసివేసి ప్రస్తుతం 9 గేట్ల ద్వారా నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,93,723 క్యూసెక్కులు చేరుతుండగా.. 3,34,628 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.70 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీ-ఎంసీలు కాగా ప్రస్తుతం 197.46 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఏలూరు జిల్లా చింతలపూడి మండల పరిధిలోని తమ్మిలేరు జలాశయానికి భారీగా వరద చేరుతోంది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. 5,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో తమ్మిలేరులో వరద ప్రవాహం పెరిగింది. ఏలూరు మధ్యలో నుంచి ప్రవహిస్తున్న తమ్మిలేరు.. శనివారపుపేట కాజ్‌వేను ముంచెత్తడంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, డీఎస్పీ శ్రవణ్ కుమార్ పరిస్థితిని సమీక్షించారు. పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## వాహనం ఢీకొని పునుగుపిల్లి మృతి

తిరుమల,సెప్టెంబర్ 2(జై భీమ్ న్యూస్): తిరుమల రెండో ఘాట్ రోడ్డులో మంగళవారం పునుగుపిల్లి మృతి చెందింది. ఎనిమిదో కిలోమీటరు హరిణి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో పునుగు పిల్లి మృతి చెందినట్టు- ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. అంతరించిపోతున్న అరుదైన జంతువులలో పునుగుపిల్లి ఒకటి అని తెలిపారు. ఘాట్‌రోడ్డులో వాహన దారులు వేగంగా ప్రయాణించవద్దని కోరారు.

## రైతులను పట్టించుకోని గత ప్రభుత్వం

**అచ్చన్నాయుడు తీవ్ర విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్ 1(జై భీమ్ న్యూస్):**

రైతుల పట్ల కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారు.. రాష్ట్రంలో ఐదేళ్లపాటు- రైతులను అనేక ఇబ్బందులు పెట్టింది ఎవరని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వ్యవసాయశాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించామని గుర్తు చేశారు. మిర్చి రైతులకు సమస్య వస్తే వెంటనే కేంద్రమంత్రితో సీఎం మాట్లాడారు. ఆహార పంటలు నష్టపోయినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవడం మామూలే. వాణిజ్య పంటల రైతులను కూడా ఆదుకున్న ప్రభుత్వం మాదే. పచ్చి అబద్ధాలు మాట్లాడే ప్రతిపక్ష పార్టీ ఈ రాష్ట్రంలో ఉన్నందు.. వాస్తవాలు మీడియానే ప్రజలకు తెలియజేయాలని అచ్చెన్నాయుడు అన్నారు.


Happy Birthday
BOSS
విద్యాధనికుడు, కదిలే గ్రంధాలయం, మహిళ ఉన్నతిని కోరే అభ్యుదయుడు.
నిరాడంబరుడు, ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు
శ్రీ మందడి సుధాకర్ రెడ్డి గారికి
'63' వ
జన్మదిన శుభాకాంక్షలు.
PRATIBHA HIGH SCHOOL
Nacharam, Hyderabad
ఉపాధ్యాయ బృందం
ప్రతిభ హై స్కూల్.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మండడి సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు





**రైతు బిడ్డ విద్యారాజుగా విలువందుతున్నారు**

**విద్యాసంస్థల ప్రదాత వేల మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నారు**

**నిరాడంబరుడు నిత్య విద్య పరిశోధకుడై వెలగొందుతున్నారు**

**పుట్టుక సాధారణమైనప్పటికీ జీవనశైలిని చరిత్రగా మార్చుకున్నారు**

**37 సంవత్సరాలుగా విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నారు**

**నిజాయితీని నమ్ముకున్నందున్నే నేడు ఉన్నతంగా జీవిస్తున్నారు**

**మండడి సుధాకర్ రెడ్డి జీవిత విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**నాచారం (జై భీమ్ న్యూస్)**

మండడి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 63వ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న సుధాకర్ రెడ్డికి పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆడంబరాలకు అవకాశం ఇవ్వకుండా నిజాయితీ నిబద్ధతతో 37 సంవత్సరాల పాటు విద్యాసంస్థలను నమ్ముకుని ఉన్నతమైన స్థాయిలో నిలదొక్కుకొని తనంటే ఏమిటో సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తిగా సుధాకర్ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకంలాగా సమాజంలో వెలుగొందుతుంది. కష్టాన్ని ఎంత ఇష్టంగా ఆస్వాదించగలరో ఇలాంటి విద్యావేత్తను గమనిస్తే సునాయాసంగా అర్థమయిపోతుంది. వివరాల్లోకి వెళితే.. కూరెల్ల గ్రామంలో మండడి సరోజినీ వెంకటరెడ్డి దంపతుల మధ్యముడుగా జన్మించి, విద్య, వ్యాపారం, సేవ మూడు రంగాల్లోనూ విశిష్టత సాధించిన మహానుభావుడు. విద్యాభ్యాసంలో ప్రతిభావంతుడు, వ్యాపారంలో సమయపాలన క్రమశిక్షణతో విజయవంతుడు, 1988లో స్థాపించిన పాఠశాలతో 37 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను అందిస్తూ నేడు నాలుగు విద్యాసంస్థలకు అధినేతగా నిలిచిన విద్యాధనికుడు. రైతు కుటుంబం నుంచి వచ్చి, మధ్య తరగతి జీవన కష్టాలను అనుభవించి సామాజిక స్పృహతో, లయనిజం ద్వారా సేవ చేస్తున్న సేవా తత్పరి. కుటుంబ విలువలకు కట్టుబడి, విజయలక్ష్మీ గారితో 1994లో వివాహమై, ఒక డాక్టర్ కూతురు, ఒక గ్రాడ్యుయేషన్ చేస్తున్న కుమారుడితో మంచి కుటుంబ ప్రధానుడు. చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన వక్త, భావకుడు, సూక్ష్మగ్రహి. మహిళా ఉన్నతిని కోరుకునే అభ్యుదయవాది. ఎంత ఎదిగినా నిరాడంబరంగా ఉండే నిరాడంబరుడు. ప్రతి విద్యార్థి పుట్టినరోజున ఉదయం 6 గంటలకు ఫోన్ చేసి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పే బాలహృదయుడు. స్కూల్ అసెంబ్లీలో జీవన మెలుకువలు నేర్పే ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు. వందలాది తల్లితండ్రుల స్నేహశీలి, వేలాది విద్యార్థుల మార్గదర్శి. ఎల్లప్పుడూ నేర్చుకునే ఉత్సాహం కలిగిన నిత్య విద్యార్థి, చదువు అన్నిటికీ సమాధానం అని విశ్వసించే కదిలే గ్రంథాలయం. నేడు 63వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మండడి సుధాకర్ రెడ్డి గారికి పత్రిక హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆరోగ్యంగా, ఆనందంగా, శాంతిగా ఎన్నో వసంతాలు గడపాలని కోరుకుంటున్నాం. విజయలక్ష్మి మండడి ప్రతిభ హై స్కూల్, నాచారం గర్వంగా తెలియజేయడమైనది.

# కేసీఆర్ పై అక్రమ కేసును కండిస్తూ ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**జనగాం జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ దేవరుప్పుల చౌరస్తా ధర్నాలో పాల్గోన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం అని, ఇలాంటి అసమర్ధ పాలనలో కాలేశ్వరం పైన కుట్ర చేస్తోందని, కాళేశ్వరం అంటే...3 బ్యారేజ్ లు, 15 రిజర్వాయర్లు, 21పంప్ హౌస్ లు, 203 కిలోమీటర్ల సొరంగం, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 141 టీఎంసీల స్టోరేజ్ ఇంత పెద్ద ప్రాజెక్టు లో ఒక్క బ్యారేజీలోని 3పిల్లర్లు కుంగితే మొత్తం ప్రాజెక్ట్ పోయినట్టా.? రాష్ట్రంలో మిషన్ భగీరథ నీళ్ళు ఎక్కడివి.? కాలేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డనే కాదు అది అందులో ఒక భాగం. కాలేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర జరుగుతుంది. కాలేశ్వరాన్ని సిబిఐకి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే, అక్కడేమో రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే - ఇక్కడేమో రేవంత్ రెడ్డి సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అనేది ఒక పెద్ద నాటక వ్యవహారం జరుగుతుంది. కాలేశ్వరం మొత్తం 94 వేల కోట్ల ఖర్చు అయితే ఒక లక్ష కోట్లు అవినీతి అనడానికి సిగ్గుండాలి.! మేడిగడ్డకు సుమారుగా 150 నుండి 200 కోట్ల రిపేరు ఖర్చు అవుతుంది అది కూడా మేడిగడ్డ నిర్మించిన కంపెనీ నే భరిస్తుందని చెప్పినా ఎందుకు రిపేరు చేయటం లేదు.?, అసెంబ్లీలో మా



బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు అయినా సరిగ్గా సమాధానం చెప్పలేక సి.బి.ఐ కి అప్పచెప్పారు.! ఘోష్ కమిషన్ కూడా చెప్పింది రిపేర్ చేయాలి అని, ఒక్క బ్యారేజ్ రిపేరు చేస్తే మిగతా ప్రాజెక్టు అంత ఓకే అని కదా అర్థం, తెలంగాణ తెచ్చుకుంది నీళ్ల కోసం.. ఇప్పుడు అదే నీళ్ళు ఆంధ్రాకి తరలుస్తూ మనం గోసపడే రోజులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తుంది, నాడు కేసిఆర్ రైతులకు యూరియా బస్తాలు ఇస్తే నేడు రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు బస్తాలు మోసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పెద్ద ఎత్తున పాల్గోని రాస్తా రోకో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలిలివరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో



రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. తనిఖీల అనంతరం పోలీస్



కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య వర్ధన్నపేట సిఐ శ్రీనివాస్, రావు ఎస్.ఐలు సాయి బాబు, రాజు పాల్గోన్నారు.



# ప్రజా రవాణాకు ఇవ్వబందులు లేకుండా ప్రత్యేక చర్యలు

**వర్షాలతో గుంతలుగా మారిన ములుగు రోడ్డు జంక్షన్ మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని**

**శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ములుగు రోడ్డులో ఇటీవల ఏర్పడిన గుంతలు, పాక్షికంగా దెబ్బతిన్న రహదారులపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ములుగు రోడ్డు వద్ద గుంతల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా, రహదారి మరమ్మతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా, కూడలిలో రోడ్డు విస్తరణ మరియు సీసీ రోడ్డు ఏర్పాటు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. రానున్న రోజుల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు, టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, రెడ్ క్రాస్ సభ్యులు బిల్లా రమణ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంగీత్ నాయకులు మామిడిశెట్టి రాజు, కమల్, వరుణ్, రాకేష్, అనిల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన

**వరంగల్ జిల్లా(నర్సంపేట) జై భీమ్ న్యూస్**



యూరియా ఎరువుల కొరతతో రైతులు ఆందోళన బాట పట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం, బుదరావుపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద మంగళవారం ఈ పరిస్థితి నెలకొంది. యూరియా కోసం ఎదురు చూసి విసిగిపోయిన రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఈ నేపథ్యంలో 365 జాతీయ రహదారిని దిగ్బంధించి, తమ నిరసనను వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తమ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, అధికారులకు తమ గోడు విన్నవించుకోవ డానికి, తక్షణమే యూరి యా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందో ళన చేపట్టారు. యూరియా అందకపోతే తమ పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపు అత్యావశ్యకం

**మీడియాతో ప్రొఫెసర్ కోదండరామ్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 1(జై భీమ్ న్యూస్):**

ఈ ఉపరాష్ట్రపతి ఎన్నికలు.. దేశ ప్రయాణం ఏ దిశలో సాగాలో నిర్దేశించే ఎన్నికలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. రాజ్యాంగ నిపుణుడైన సుదర్శన్ రెడ్డి గెలుపు అవసరమన్నారు. కొందరి ఆధిపత్యం అడ్డుకోవాలంటే ఆయన గెలవాలని కోదండ అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతుగా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోదండరామ్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరరక్షణ దేశ ప్రయోజనాలను జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాపాడతారు. ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు కోదండరామ్ అన్నారు. ఆధిపత్యం, అధికారం కోసం మాత్రమే ఆలోచిస్తున్న కొందరికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను రక్షించడం కోసం పార్టీలకు అతీతకంగా ముందుకొచ్చి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. న్యాయ కోవిదులు, యూనివర్సిటీల మాజీ వీసీలు, రాజ్యాంగబద్ధ సంస్థల మాజీ ఛైర్మన్‌లు, సీనియర్ జర్నలిస్టులు, రచయితలు, సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా సంతకాల చేశారని చెప్పారు. అర్బన్ నక్సలైట్ అంశంపై కోదండరామ్ మాట్లాడుతూ.. అర్బన్ నక్సలైట్ అంటే అర్థం ఏంటో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు. అర్బన్ ఏరియాలో పని చేసినంత మాత్రాన నక్సలైట్ ముద్ర వేయడం ఏంటి? ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పనిచేస్తే ఆ ముద్ర వేసేస్తారా? సామాజిక అభివృద్ధి, వికాసం పట్ల ఈ ముద్ర వేసేవారికి వ్యతిరేకత ఉందని అనుకోవాలి. అణచివేసే ప్రయత్నం చేస్తున్నారంటేనే.. ప్రజాస్వామ్యం పట్ల వ్యతిరేకత ఉందని అర్థం అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి





**ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణా నిర్మూలనపై సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని సిద్ధాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీ.హెచ్.సి నందు మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సును ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి మండల కో ఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో, మెడికల్ ఆఫీసర్ శ్రీపాల్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశంలో, రాష్ట్రంలో, జిల్లాలలో, మానవ అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతున్నదని సోషల్ మీడియా ద్వారా తెలియజేయబడుతున్నాయి .కావున సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. మానవుల అవయవాల కొనుగోలు, అమ్మకాల విషయంలో ట్రాఫికింగ్ ముఠాలుగా ఏర్పడి కిడ్నీస్ , గుండె, లివర్, ఐస్ మొదలగు వాటి కోసం మానవులను ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి మాయ మాటలతో మభ్యపెడుతూ పేదరికం ఆసరా చేసుకుని బాలికలను, స్త్రీలను బాలురను,తరలిస్తూ లాభార్జన కొరకు వ్యాపారం చేస్తూ ప్రజల జీవితాలతో ట్రాఫికర్లు మోసం చేస్తున్నారు అమ్మాయిలను భూత్రలు అమ్ముతూ కొన్ని కుటుంబాలను చిన్నవినం చేస్తున్నాయి. ట్రాఫికర్లను నిఘా పెట్టి పట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని ప్రజలది స్వచ్ఛంద సంస్థల ది అందరూ కలిసికట్టుగా దీన్ని నిరోధించడానికి ఆశ కార్యకర్తలు డాక్టర్స్ ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. అనుమానాస్పదంగా కనిపించినట్లయితే 100, 112 ,1098, 1930 ఉచిత టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాల్సిందిగా సూచించారు.




సిద్ధాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీపాల్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాతో పాటుగా క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు వీటిని రూపుమాపడానికి బాధ్యతగా పనిచేయాలని కోరుతూ సభ్య సమాజంలో ఆడపిల్లల పట్ల చిన్నచూపు ఉండడం వల్ల భ్రూణ హత్యలకు గర్భంలోనే పిల్లలను చంపి గర్భస్రావం చేయించేటువంటి స్కానింగ్ సెంటర్ల పట్ల అప్రమత్తం కావలసిన బాధ్యత ఉందని చెప్పారు. అలాగే ప్రతి కార్యకర్త సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగి బాల్య వివాహాలు, బాల కార్మికులు, లైంగిక వేధింపులు మొదలైన వాటిపై శ్రద్ధ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాల్, షేర్ ఎన్జీఓ మండల మొబిలైజర్ జమున, డాక్టర్ రవళి, డాక్టర్ కళ్యాణి మెడికల్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రమేష్, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ సుధాకర్, సంపూర్ణ,రజిత,ఆశ కార్యకర్తలు దాదాపు 40 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

**కాళేశ్వరం పై సిబిఐ విచారణ**

**కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా**

**కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం**

**గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర**

**బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే**

**రైతులకు సకాలంలో యూరియా అందించాలి**

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాళేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం




చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పికొట్టాలన్నారు.అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కే.యూ అదనపు పరీక్షల నియంత్రణాధికారి శ్రీనివాస్ కు అభినందనలు



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కే.యూ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ కు కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ పుల్లా శ్రీనివాస్ నేతృత్వంలో అభినందనలు తెలిపారు. మంగళవారం కే.యూ అధనపు పరీక్షల నియంత్రణాధికారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువతో ఘనంగా సన్మానించారు. కేయూ అధనపు పరీక్షల నియంత్రణాధికారిగా మంచి మార్పులు తేవాలని, విద్యార్థులకు త్వరితగతిన పరీక్షలఫలితాలను విడుదల చేసేలా చూడాలని కోరారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు, కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల సూపరింటెండెంట్ బొల్లేపాక ప్రభాకర్, రణధీర్, విజయరావు, డాక్టర్. సంగాల ఎఫ్రాయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో యూరియా కొరతతో రైతుల గోస

**వాహనం ఆపి తమ బాధలు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కి వెళ్ళబుచుకున్న రైతులు**

**వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు**






**జై భీమ్ న్యూస్ జనగాం**

రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి మండలం కేంద్రంలో ని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘ కేంద్రంలో కి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించి కలెక్టర్ కి,సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు. ప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుంటే స్థితికి వచ్చారు. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుంది. ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఫెయిల్ అయింది. నాడు కెసిఆర్ హయాంలో 6 నెలల ముందే ఎరువులు నిలువ చేసి రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసే వారు కానీ ఈ ప్రభుత్వానికి ముందు చూపులేక రైతులను ఆగం చేస్తున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు.

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

**కాబూల్,సెప్టెంబర్ 1(జై భీమ్ న్యూస్):**

ఆఫ్ఘానిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘానిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు-ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-ందన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి






**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- సెప్టెంబర్, 13వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబలి తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా వివిధ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ " సెప్టెంబర్ 13, శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు , చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:01.09.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్ కోర్టు ఛైర్మన్-న్యాయమూర్తి నారాయణ బాబు, న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయమూర్తులు, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ స్థాపన



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ, జిల్లా సంక్షేమ అధికారి సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం స్థాపనకు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో, జిల్లా కలెక్టర్ కాజిపేట్ మండలం సోమిడి గ్రామంలో 20 గుంటల భూమిని కేటాయించారు. ఈ భూమిని రెడ్ క్రాస్ సొసైటీ పాలక మండలి, కాజీపేట్ తహసీల్దార్, స్థానిక కార్పొరేటర్, డిసిపివో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఎంతో అవసరమైన వృద్ధాశ్రమం త్వరలోనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ, జిల్లా సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, ప్రభుత్వ సహకారంతో నెలకొల్పబడుతుందని తెలిపారు.



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**కూడా చైర్మన్, బల్దియా కమిషనర్ లతో కలిసి**
**సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహాదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయినా సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్స్ గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆసుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా పట్టుబడిన గంజాయి




**జై భీమ్ న్యూస్ వరంగల్**

అందాల పాండు రెడ్డి, అలియాస్ పాండు, అలియాస్ నాయుడు, తండ్రి: లింగారెడ్డి, వయసు: 30 సంవత్సరములు కులం: రెడ్డి, వృత్తి: వ్యవసాయం, గ్రామం: గుంపినగండి, మారేడిమిల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2) గుల్లారి మునిరాజ్, తండ్రి: జగన్నాథ్, వయస్సు: 30 సం,, కులం: కమ్మరి, వృత్తి: వ్యవసాయం, గ్రామం: నిమ్మలపాలెం, మండలం: కలిమెల, మల్కానగిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రము, 3) కొప్పు కోటయ్య, తండ్రి: సన్నాసిరావు, వయస్సు:28 సం,,కులం: రెడ్డి, వృత్తి వ్యవసాయం, గ్రామం: దులగండి, కురుమనూర్ జి.పి పోస్ట్ పాపలుర్, మండలం: చిత్రకొండ, మల్కానగిరి జిల్లా 4) భూక్య సాయికుమార్ అలియాస్ సాయి, తండ్రి: నాగులు, వయసు: 31 సం,, కులం: లంబాడ, వృత్తి: డ్రైవర్, గ్రామం: పొలారంతండా, మండలం: అనంతగిరి, సూర్యాపేట జిల్లా, 5) రమేష్ తండ్రి. సఫిల్, వయస్సు:40 సం,,కులం: బెంగాలీ,గ్రామం: గుర్రలూరు, కలిమేల మండలం 6) మజ్జి కృష్ణ తండ్రి: బాలయ్య,వయస్సు:25 సం,,కులం: కొండరెడ్డి, గ్రామం: గిల్లమడుగుకు 7) నాయిని రమేష్, తండ్రి: బాలయ్య,వయస్సు:21 సం,,కులం: కొండరెడ్డి, గ్రామం: నిమ్మలపాలెం, ఒరిస్సా 8) ప్రకాష్ వయస్సు: 38 సం,గ్రామం: బీదర్ నిన్నటి రోజున 01-09-2025 న డ్రగ్ కంట్రోల్ టీం వరంగల్ మరియు ఎస్. ఐ ఖానాపూర్ కి చిలకమ్మ నగర్ దాటిన తర్వాత ఎడమవైపు ఉన్న చిలుకలగుట్ట ఏరియాలో తెల్లని బస్తా సంచులు గుట్టపై నుంచి కిందకు దించుతున్నారు అని సమాచారం రాగ, ఇట్టి సమాచారం పైడ్రగ్ కంట్రోల్ టీంమరియు ఎస్. ఐ ఖానాపూర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి చూడగా, అక్కడ నలుగురు వ్యక్తులు నాలుగు గంజాయి సంచులు, ఒక నెంబర్ ప్లేట్ లేని పల్సర్ బండి ఉండగా, వెంటనే వారిని అదుపులో తీసుకొని పంచుల సమక్షంలో నలుగురిని విచారణ చేయగా వారి వివరాలు 1) అందాల పాండు రెడ్డి, అలియాస్ పాండు అలియాస్ నాయుడు, 2) గుల్లారి మునిరాజ్, తండ్రి: జగన్నాథ్,3) కొప్పు కోటయ్య, తండ్రి: సన్నాసిరావు, 4) భూక్య సాయికుమార్ అలియాస్ సాయి, తండ్రి: నాగులు అని తెలిపి కూలీ / వ్యవసాయం పనులు చేయడం వలన వచ్చే డబ్బులు జీవనానికి సరిపోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని.గత కొన్ని రోజుల నుండి రమేష్ గిల్లమడుగుకు మరియు మజ్జి కృష్ణ ఇద్దరు గంజాయిని అమ్ముతుంటారు. విరు చెప్పిన విధంగా గంజాయినివెహికిల్ లోడ్ చేస్తే వారికి ఎక్కువ మొత్తం డబ్బులు ఇస్తానని చెప్పగా, పాండు రెడ్డి, మునిరాజ్, కోటయ్య, నాయేని రమేష్ లు సరే ఒప్పుకోని, గత కొంతకాలంగా వాళ్లు చెప్పిన స్థలంలో చెప్పిన విధంగా గంజాయి వెహికల్ లోడ్ చేసేవారు. దానికి గాను వారికి ఒక్కొక్కరికి 10,000/- రూపాయలు ఇచ్చేవారు. ఇదేక్రమములో గుర్రాలు రమేష్ తాను గుర్రాలు గ్రామం ఇంకా సమీప అడవులలో పండించిన గంజాయిని కొని కూలీల ద్వారా కలిమల ఏరియా నుండి ఆంధ్ర బార్డర్ లోని మెయిన్ రోడ్డుకు చేరవేసి అక్కడి%జ%నుండి దానిని అమ్మేవాడు, రమేష్ గుర్రాలూరులోనే ఉండేవాడు రమేష్ తరపున మజ్జికృష్ణ గంజాయిని కొనేవాళ్లకు అమ్మి డబ్బులు తీసుకుని వీరికి కూలి డబ్బులు ఇచ్చేది, మిగతా డబ్బులు రమేష్ కు ఇచ్చేవాడు. ఇదే క్రమములో తేదీ: 21.08.2025 రోజున 60 గంజాయి ప్యాకెట్లను సాయికుమార్ తీసుకువచ్చిన కారులో నింపినారు. అదే విధంగా. తేదీ: 27.08.2025 రోజున రమేష్, కృష్ణ ఫోన్ చేసి ట్రాలీలో గంజాయి లోడ్ చేసేది ఉన్నది రమ్మని చెప్పగా,పాండు, మునిరాజ్, కోటయ్య, నాయిని రమేష్ లము కలిసి తులసిపాక మెయిన్ రోడ్ లో రమేష్ వద్దకు వెళ్లగా, తేదిబీ28.08.2025 రోజున తులసిపాక మెయిన్ రోడ్ ప్రక్కన అడవిలో దాచిపెట్టిన గంజాయిని చూపించి నంబర్ లేని ట్రాలీలో లోడ్ చేయమని రమేష్ చెప్పనాడు,వారు చెప్పిన విధంగా గంజాయిని అట్టి ట్రాలీలో లోడ్ చేసిన తరువాత అప్పుడు రమేష్ వీరితో మీరు నలుగురు కలిసి ఇదే ట్రాలీలో వెళ్లిగంజాయిని సాయికుమార్ కు అప్ప చెప్పి రమ్మని చెప్పగా,ఈ నలుగురం అదే ట్రాలీలో ఎక్కి భద్రాచలం, ఇల్లందు మీదుగా వరంగల్ వైపు ప్రయాణం చేస్తూ వస్తుండగా హైవే మీద పోలీసు వారు ఎక్కువగా ఉంటారని తెలుసుకొని, గంగారం మీదుగా కొత్తగూడ నర్సంపేట వైపు వస్తుండగా, పాకాల చెరువు దాటినా తరువాత కొద్ది దూరం లో, చీకటి పడుతుండగా పోలీసు వారు ఎక్కువగా ఉండి వాహనాల తనిఖీ చేస్తున్నారు. వీరు పోలీసు వారిని దూరము నుండి గమనించి ట్రాలీని ఆపుకొని ఇట్టి విషయాన్ని కృష్ణ కు ఫోన్ చేసి చెప్పగా, పోలీసు వారు పట్టుకుంటే ట్రాలీ కూడా పోతుందని చెప్పి గంజాయిని ఎవరికి కనిపియకుండా అడవిలో దాచి పెట్టమని చెప్పగా, అట్టి ట్రాలీని వెనుకకు తిప్పుకొని అక్కడ నుండి సుమారు 5 కిలోమీటర్ ల దూరంలో ఒక గ్రామం దాటినా తరువాత ఎడమవైపున ఉన్న ఒక్క బోర్డు ప్రక్కన గల గుట్ట పైకి తీసుకుని వెళ్లిగంజాయిని ఎవరికీ కనపడకుండా గుట్ట పైన దాచిపెట్టి దాని పైన ఒక కవర్ తో కప్పిపెట్టి, అదే ట్రాలీలో వాళ్ళ ఉరికి వెళ్లిపోయినారు. తరువాత నిన్నటి రోజున రమేష్ ఇతనికి ఫోన్ చేసిగంజాయిని కొనడానికి సాయికుమార్ పార్టీని తీసుకొని వస్తున్నాడు, మీరు వెళ్లి గంజాయిని దాచిన ప్రదేశము ను సాయికుమార్ కు చూపెట్టమని చెప్పగా,ఈరోజు ఇతను, మునిరాజ్, కోటయ్యలు మజ్జి కృష్ణ యొక్క పల్సర్ బండిమీద గంజాయిని దాచిన ప్రదేశము గుట్ట వద్ద ఉండగా, అక్కడికి సాయికుమార్ వచినాడు, అతను వీరితో మీరు దాచిపెట్టిన గంజాయి ని చూపెట్టితె నేను బండి మాట్లాడుకొని గంజాయి తీసుకోని పోతాను అని చెప్పగా, గంజాయి దాచిన దగ్గరకు అందరు అట్టి ప్రదేశాముకు వెళ్లి చూడగా, అట్టి ప్రదేశం లో దాచిపెట్టిన గంజాయి మూటలు అలగెఉండి వాటి పైన వర్షం పడితే తడవకుండా ఉండే విదంగా, కప్పిన కవర్ అలాగేఉంది. తరువాత బండి వచ్చేలోపు ఆ గంజాయి ముటల్లనింటిని రోడ్ దగ్గరలో వేసుకొని బండి రాగానే వెంటనే లోడు చేయవచ్చు అనే ఉద్దేశంతో, పాండు మరియు సాయికుమార్ లు రోడు ప్రక్కన ఉండి వచ్చి పోయే వారిని గమనిచుకుంటూ, వీరు ఇచ్చే సిగ్నల్స్ ను బట్టి కోటయ్య,, మునిరాజ్ లను అట్టి గంజాయి మూటలను తీసుకురమ్మని చెప్పినారు, దాని ప్రకారమే గుట్ట పై నుండి కోటయ్య మరియు మునిరాజ్ లు పోలీస్ ల మైన మీము అక్కడకి వెళ్ళే సరికి 4 గంజాయి మూటలు తెచ్చినారు.ఇంతలో వారు మమ్ములను చూసి పారిపోతుండగా పట్టుకున్నాము. ఇవె కాకుండా ఇంక గుట్ట పైన ఇంక 19 గంజాయి మూటలు ఉన్నాయి అని చెప్పి మేము వారితో పాటు గుట్ట పైకి వెళ్తే గంజాయి దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపిస్తామని చెప్పగా, పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి స్వాదినపరుచుకున్న మొత్తం 23 సంచులలో గంజాయి బరువు 763.845 కిలో గ్రామ్స్ , ఇట్టి మొత్తం ఎండు గంజాయి విలువ, కేజీ రూపాయలు 50,000/- చొప్పున, మొత్తం రూపాయలు. 3,81,92250/- ఉంటుంది. నేరస్తులను తదుపరి చట్టరీత్యా తగు చర్య నిమిత్తంకేసు నమోదు చేసినారు. గంజాయి ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి,డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్స్ స్పెక్టర్ సతీష్, ఆర్.ఐ శివాకేశవులు,ఏఏ ఓ సల్మాన్ పాషా,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ చందర్, మనోజ్,నాగరాజు, ఏ. ఎస్. ఐ సుబ్బిరామిరెడ్డి,కానిస్టేబుళ్ళు నజీర్ అహ్మద్, రజాన్ పాషా,రబ్బానీ, అమరేశ్వర్,రాజ్ కుమార్, జావీద్, రమేష్, సృజన్, బాలాజీ, రాంచందర్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# దళితులను ఆదుకోవాలి




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పెండింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను లబ్ధిదారుల ఖాతాల్లోకి వేయాలి కుల వివక్ష వ్యతిరేక (కే.వీ.పీ.స్)పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రాంనగర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం జిల్లా కార్యాలయంలో కే.వీ.పీ.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతనజరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా కే.వీ.పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉన్న కాలంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నదళితులందరికీ ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని కమలాపూర్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ . ఎన్నికల వాగ్దానంగా రాష్ట్రవ్యాప్తంగా దళితుల అభివృద్ధి కోసం పది లక్షల రూపాయల ఆర్థిక సహకారం టాక్సీ నడుపుకోవడం కోసంవిలువైన ఫోర్ వీలర్ వాహనం లను మంజూర్ చేయడం జరిగింది. కొంతమంది లబ్ధిదారులకు పాడి పరిశ్రమ అతి తక్కువ ఖర్చు అయిన వెహికల్ ని రెండు దఫాలుగా ఆర్థిక సహకారం చేస్తామని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయకుండానే అసెంబ్లీ ఎన్నికల్లోకి వెళ్లడం జరిగింది. నియోజకవర్గానికి 2000 మందిని లబ్ధిదారుల ఎంపిక అని చెప్పి 100 మంది కి మాత్రమే పరిమితం చేసి పథకాన్ని అప్పటివరకు మిగతా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాల్సిన డబ్బులను కూడా జమ చేయలేదు. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా దళిత బంధు పథకాన్ని పేరు మార్చి అంబేద్కర్ అభయయాస్తం పేరుతో చేవెళ్ల డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం 12 లక్షల రూపాయలని ఆర్థికంగా సహకారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటికీ రాష్ట్రంలో దళితులందరికీఈ పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించిన దాఖలు లేకపోగా కొత్తగా వారు అనుకున్న నిబంధనల ప్రకారం వాగ్దానాల ప్రకారం కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఎస్సీ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహకారాన్ని అందించే నిధులను నిలిపివేయడం అలాగే రాజీవ్ యువకిరణాల పేరుతో ఆర్థిక సహకారాన్ని అందిస్తామన్న ఇప్పటి వరకు అధికారంలోకి వచ్చి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తా ఉన్న సిబిల్ స్కోర్ పేరుతో ఇప్పటివరకు ఒక లబ్ధిదారులు కూడా ఆర్థిక సహకారన అందించిన పరిస్థితి లేదు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉన్నప్పటికీ గత 2014 టీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ముందు నుంచి,ఇప్పటి వరకు కార్పొరేషన్ ఆర్థిక సహకారాన్ని అందించిన పరిస్థితి లేకపోవడం అలాగే కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయహస్తాన్ 12 లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు చేయకపోవడం సరైనది కాదని వెంటనే దళితులందరికీ ఆర్థిక సహకార అందించే ప్రక్రియను మొదలుపెట్టాలని లేని యెడల సామాజిక సంఘాల అన్నింటిని కలుపుకొని ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కె.వి.పి.ఎస్ జిల్లా నాయకులు మేకల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా నాయకులు కుక్కమూడి రవీందర్ చందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు





**తప్పవని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వరంగల్ నగరం యాకుబ్ పురా ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వరంగల్ పట్టణం చింతల్ యఖుబ్ పురాలో గల ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ వసతి గృహాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి సందర్శించి ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరుతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం రాత్రి భోజనం తయారు చేయకపోవడం, భవనంలో అంతర్గత లైటింగ్ లేకపోవడం, గ్రౌండ్ లో వరదనీరు నిల్వ ఉండడం పై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఏ విషయమైనా వెంటనే పై అధికారులకు, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అన్నారు. వెంటనే వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పెట్టెలో వేయాలని విద్యార్థులకు సూచించారు. బంకర్ బెడ్లను పరిశీలించి, మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. భవనాన్ని పెయింటింగ్, ఓపెన్ డ్రైన్స్ లకు కవరింగ్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ లో విద్యార్థుల ఫిసిక్స్, బయాలజీ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. గ్రౌండ్ ను వెంటనే చదును చేయడంతో పాటు విద్యార్థుల కొరకు వాలి బాల్, బ్యాడ్మింటన్ నెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఓపెన్ డార్మెటరి షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డి.టీ.డీ.ఓ సౌజన్య, డి.ఎం.హెచ్. ఓ డాక్టర్ సాంబశివరావు, ఈ.ఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, డి.సి. ఓ సురేందర్, ప్రిన్సిపాల్ హేమంత్, వైస్ ప్రెసిపాల్ మధు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచార ముఠాను పట్టుకున్న కే.యూ పోలీసులు

**జై భీమ్ న్యూస్ కే.యూ పోలీస్ స్టేషన్**

మంగళవారం సాయంత్రం , కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్ విజయ గణపతి కాలనీలో ఒక్క ఇంట్లో కొంతమంది వ్యక్తులు వ్యభిచార గృహాన్ని నడుపుతున్నారని పక్క సమాచారం తో కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ, పి.శ్రీకాంత్, వెంటనే పోలీస్ సిబ్బంది తో వెళ్లి ఆ ఇంటిని సోదాలు చేయగా అట్టి ఇంట్లో ఇద్దరు మగ వ్యక్తులు, ఇద్దరు మహిళలు ఉండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించిగా, వ్యబిచార గృహాన్ని నడిపే దండ వెంకట్ రావు, తండ్రి: అంజనేయులు, వయస్సు: 50 సంవత్సరాలు, అనే వ్యక్తి , అతని భార్య దండు రజిత అలియాస్ రాణి లు కలసి గత కొంత కాలం నుండి వ్యబిచార గృహాన్ని నడిపిస్తున్నట్లు విచారణ లో తెలిపినాడు. అలాగే ఈ రోజు ఇద్దరు మహిళలను తన ఇంటికి పిలిపించిగా విటుడు బొడ్డు శ్రీనివాస్, తండ్రి పేరు: నరసయ్య ను ఇంటికి పిలిపించి ఒక్క మహిళ తో వ్యబిచారం చేపిస్తుండగా రైడ్ చేసి పట్టుకున్నారు. వీరి వద్ద నగదు, సెల్ ఫోన్స్ సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ సుంకరి. రవి కుమార్ తెలిపినారు.

# కాళేశ్వరం కమిషన్ ఓ బూటకం



**కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే రేవంత్ దొంగ చర్యలు**
**బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ తంపుల మోహన్**

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం కావాలనే దుష్ప్రచారం చేస్తున్నదని, కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న ఉద్దేశ్యంతో చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్ విమర్శించారు. మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఐనవోలు మండలంలోని పున్నెల్ క్రాస్ రోడ్ వద్ద తంపుల మోహన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరంపై కమిషన్ తప్పుడు రిపోర్టు ఇచ్చిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చార్ సౌ బీస్ హామీలను అమలు చేయలేని రేవంత్ రెడ్డి చేస్తున్న దొంగ చర్యలను అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, కార్పొరేటర్ రాధిక రెడ్డి, ఇంచార్జులు పోల్లేపలి రామ్మూర్తి, మాజీ సర్పంచులు ఉస్మాన్ అలీ,పల్లకొండ సురేష్, జయశంకర్, రాఘవులు, భూపాల్ రెడ్డి, జగపతి,రాకేష్, కద్దురి రాజు, శ్రీనివాస్,లక్ష్మణ్, ఎల్లగౌడ్,కట్కూరి రాజు,మామిండ్ల సంపత్, కుమార్, జన్ను రాజు,అశోక్, రఘువంశీ,నాగరాజు,లింగారెడ్డి,చందు, రాజశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ దంపతులు





**వరంగల్ జై భీమ్ న్యూస్**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దంపతులు, కమీషన్ సభ్యులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్, సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ సవన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్, సిబ్బంది తదితరులున్నారు.

# పాలనకు మానవత్వాన్ని జోడించిన మహనీయుడు వైయస్సార్

**ధర్మోజిగూడెంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు**
**జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి నరసింహ**



**చౌటుప్పల్, జై భీమ్ న్యూస్**

గత ముఖ్యమంత్రులకు భిన్నంగా తన పాలనకు మానవత్వాన్ని జోడించి.. ప్రజలకు సుపరిపాలన అందించిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు జువ్వి నరసింహ అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జువ్వి నరసింహ మాట్లాడుతూ సంక్షేమానికి సరికొత్త నిర్వచనమిచ్చిన పాలకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పరితపించిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, మండల కాంగ్రెస్ కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి నరసింహ, నాయకులు కొంతం నరసింహారెడ్డి, కొంతం బుచ్చి రెడ్డి, ఐతరాజు సత్తయ్య, ఐతరాజు బాలయ్య, ఐతరాజు కాశయ్య, ఐతరాజు రోశయ్య, వల్లబోతు సత్తయ్య, బద్రి పోషయ్య, ఐతరాజు లింగస్వామి, ఊదరి శంకర్ సీనియర్ దాసరి కిష్టయ్య, పగిళ్ల మోహన్ రెడ్డి, బద్రి రామలింగం, ఊదరి పోశయ్య, ఐత రాజు యాదగిరి, డాకోజి సతీష్ , రాచకొండ వెంకటేష్, వల్లబోతు కృష్ణ, జంగం శేఖర్, సామిడి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురి చేరికలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై మంగళవారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పలువురు మండల అధ్యక్షుడు మాదాసు ప్రణయ్ ఆధ్వర్యంలో పదిహేను మంది కాంగ్రెస్ యువ కార్యకర్తలు బీజేపీ లో చేరారు.వీరికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగాఅరూరి మాట్లాడుతూ....కాంగ్రెస్ అబద్ధపు హామీలకు మోసపోయి బీజేపీ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను చూసి దేశాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధి కూడా బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమని నమ్మి పార్టీలోకి వచ్చిన కార్యకర్తలకు అన్ని విధాలుగా అండదండగా ఉండి కార్యకర్తల యొక్క కష్టసుఖాలు భాగమవుతానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రాజు, మండల సెక్రెటరీ ఆడెపు విక్రమ్, వెంకటాపురం శక్తి కేంద్రం ఇంచార్జ్ వెంకటేష్ గౌడ్ జఫర్గడ్ మండల అధ్యక్షుడు కోరుకోప్పుల నాగేష్ గౌడు , పిండి సుమన్, పిండి రాజేష్, కాలువల రవీందర్ దామెరగిద్ద రాజేష్, మేకిరి మోహన్ రావు, రాజయ్య, నాగరాజు, సురేశ్,తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్





**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**
**ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి**
**వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా**
**వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం**
**వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సిఎం రేంవత్**
**సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత**

హైదరాబాద్,సెప్టెంబర్ 2(జై భీమ్ న్యూస్) :

రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలుచేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# పవన్ బర్త్‌డే సందర్భంగా అభినందనలు

**అన్న చిరుతో సహా సినీ ప్రముఖులు విషెష్**

పవర్‌స్టార్‌గా సినీ రంగంలో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. ఉప ముఖ్యమంత్రిగా ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు పవన్ కల్యాణ్. సామాన్యులే కాదు.. సినీ ప్రముఖులు సైతం పవన్‌కు అభిమానులే. సెప్టెంబర్ 2 ఆయన పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఆయన అప్‌కమింగ్ సినిమా పోస్టర్లు సందడి చేస్తుండగా.. స్టార్స్ ఆయనకు విషెస్ చెబుతున్నారు. 'దీర్ఘాయుష్మాన్ భవ..' అంటూ చిరంజీవి ఓ అరుదైన ఫొటోతో పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చలనచిత్ర రంగంలో అగ్ర నటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా సేవలో నువ్వు చూపుతున్న అంకితభావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో, అభిమానంతో నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ అని చిరంజీవి తమ్ముడిని ఆశీర్వదించారు. మన పవర్ స్టార్, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ అల్లు అర్జున్ విషెస్ తెలిపారు. నాకు పట్టుదల నేర్పించి.. నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన నా గురువుకు జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్‌డే కల్యాణ్ మామ అంటూ సాయి దుర్గ తేజ్ విషెస్ తెలిపారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతి కృష్ణ అభినందించారు. తాను ఒక యోగి, ఒక త్యాగి, నూటికి ఒక్కడు కాదు.. కోటికి ఒక్కడు. అతను అక్కడి అమ్మాయికి ఇక్కడి అబ్బాయి కాదు, ఎక్కడున్నా నేను మీకోసం అంటూ ముందడుగు వేసే వకీల్ సాబ్. తానే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్. ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు అని పరుచూరి గోపాలకృష్ణ ప్రకటించారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్‌డే మై బాస్. మీరు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా, మహోన్నతంగా ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ బండ్ల గణేశ్ శుభాకాంక్షలు తెలిపారు.హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ గారు.. మీ నిస్వార్థ స్వభావాన్ని ప్రత్యక్షంగా చూస్తూ పెరిగినందుకు నేను నిజంగా అదృష్టవంతుడిని. మీ ప్రయాణం నాకే కాదు..లక్షల మందికి స్ఫూర్తినిస్తూనే ఉంది. మీరు మరింత ఉన్నతస్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నా అంటూ రామ్ చరణ్ శు భాకాంక్షలు తెలిపారు. హ్యాపీ బర్త్‌డే మై డియర్ ఫ్రెండ్ పవన్ కల్యాణ్. మీరు చేసే ప్రతి పని మీకు ఆనందాన్ని, విజయాన్ని ఇవ్వాలని వెంకటేశ్ అన్నారు.



# కే.యూ క్యాంపస్‌లో తీజ్ పండుగ



జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్

మంగళవారం సాయంత్రం కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆఫీస్ దగ్గర బంజార విద్యార్థి విద్యార్థినులు తీజ్ ఉత్సవం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బంజార తెగ సంబంధించిన భాషా,యాస సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటయని. ఆచార వ్యవహారాల ప్రత్యేకంగా ఉంటాయని. బతుకమ్మ పండుగ లాగే తీజ్ పండుగను కూడా తొమ్మిది రోజులు జరుపుకుంటారని. బంజారా లు బుట్టలో మొలకలు మొలికెత్తిన నారును తీజ్ అంటారని తెలిపారు. పెళ్లి కాని ఆడపిల్లలు బుట్టల్లో పుట్ట మట్టి నింపి గోధుమలు అలికి రోజుకు మూడుసార్లు నీరు పోసి కంటికి రెప్పలా కాపాడి సేవలాల్ మహారాజ్, జగదాంబ మాతకు నైవేద్యం సమర్పించి, ఆడపిల్లలు చాముద్ర నుండి బుట్టల నుండి తీజు నారును ముక్కలుగా తెంచి మగవాళ్ళ కు ఇస్తే మొక్కి రూమలోపెట్టుకుంటారని తెలిపారు .వర్షాలు పడాలని పంటలు సమృద్ధిగా పండాలని ఈ వేడుకలు బంజారా లు జరుపుకుంటారు అని తెలిపారు. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ వి.రామచంద్రం, మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్, సీతారాం నాయక్, ప్రొఫెసర్ సురేష్ లాల్, ప్రొఫెసర్ హనుమంతు కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులు,విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినుల పాటలు నృత్యాలు అలరించాయి.

# డాక్టర్ పుల్లా శ్రీనివాసులు సన్మానించిన ఎంకేఎం

**6వ సారికేయూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘంలో జనరల్ సెక్రటరీగా గెలుపొందారు**
**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మానించడం ప్రత్యేకత**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్జీవోస్ ఉద్యోగిగా పనిచేస్తూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం ఎన్నికలలో 6వ సారిగా గెలుపొందిన డాక్టర్ పుల్లా శ్రీనివాసును పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం తన స్వగృహానికి విచ్చేసి సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తెలియజేశారు. పద్మశ్రీ మందకృష్ణ లాంటి మహానేత తన సన్మానించడం గర్వంగా ఉందని తెలుపుతూ ఉద్యోగ సంఘాల సమస్యలను బాధ్యతగా తీసుకొని తగిన న్యాయం చేయడం కోసం ఏకగ్రీవంగా ఎస్సీ ఎస్టీ జనరల్ సెక్రటరీ బాధ్యతలను అప్పగించిన సంఘం బాధ్యులకు సహకారం అందిస్తూ రుణపడి ఉండటమే కాకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఆరవసారి గెలుపొందిన డాక్టర్ శ్రీనివాసును ప్రత్యేకంగా అభినందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ వికలాంగుల సంక్షేమం కోసం తను ప్రారంబించి పోరాడుతున్న వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సంక్షేమం కోసం తలపెడుతున్న ఉద్యమంలో పాలి భాగస్తులై వికలాంగుల సమాజానికి దోహదపడాలని డాక్టర్ శ్రీనివాస్ కు సూచించినట్లు సమాచారం.పద్మశ్రీ ఎంకేఎం సూచనలను పూజా తప్పకుండా పాటిస్తానని పిఎస్ హామీ ఇచ్చారు.